# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 17.08.2025

24 క్యారెట్లు 10,118.00 | కిలో వెండి 1,26,200 | 27 °C | సంపుటి:3 | సంచిక:229

www.vishalabharati.com




## ఐదేళ్ల బాలుడిపై అత్యాచారం.. దారుణంగా హత్య..!

2లో

- హైదరాబాద్ నగరంలోని ఉప్పల్‌లో పాశవిక ఘటన చోటుచేసుకుంది
- ఓ కామాందుడు ఐదేళ్ల బాలుడిని అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశాడు
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈశ్వర్ పాండే కేసీఆర్ నగర్‌లో నివాసం ఉంటోంది
- ఈశ్వర్ స్థానికంగా ఉన్న ఓ టింబర్ డిపోలో పని చేస్తున్నాడు
- అదే డిపోలో నిందితుడు బిహార్‌కు చెందిన కమర్ కూడా పనిచేస్తున్నాడు
- మనోజ్ పాండే కనిపించకపోవడంతో  మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తాజాగా పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ ఉండదు అన్నారు. గోదావరి వల్ల వచ్చే వరదల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామనీ.. అలాంటప్పుడు.. గోదావరి నీటిని తరలించే బనకచర్లను కట్టుకుంటే తప్పేముంది అన్నారు. వరదలు భరించాలి గానీ.. వృథాగా పోయే వాటర్‌ని వాడుకోకూడదా అని ప్రశ్నించారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీరు దక్కిన తర్వాతే.. ఇతర రాష్ట్రాలకు ఇస్తామన్నారు. ఇలా రెండు రాష్ట్రాల మధ్యా ఈ అంశం మళ్లీ హాట్ టాపిక్ అయ్యింది.

# మళ్లీ ముదురుతున్న బనకచర్ల వివాదం

- బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎలాంటి ఇబ్బందీ ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు
- గోదావరి వల్ల వచ్చే వరదల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నాము
- అలాంటప్పుడు గోదావరి నీటిని తరలించే బనకచర్లను కట్టుకుంటే తప్పేంటి
- వృథాగా పోయే వాటర్‌ని వాడుకోకూడదా అని ప్రశ్నించారు
- దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు
- కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు
- ఈ ప్రాజెక్టు వల్ల సాగునీరు, తాగునీటి కొరత ఏర్పడుతోందని వెల్లడించారు
- తెలంగాణకు దక్కాల్సిన నీరు దక్కిన తర్వాతే.. ఇతర రాష్ట్రాలకు ఇస్తామన్నారు

2లో



## 15 జిల్లాల్లో భారీ వర్షాలు

- గత కొన్ని రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం
- ప్రత్యేకంగా కొన్ని జిల్లాల్లో మోస్తారు, భారీ వర్షాలు కురిశాయి
- ఉదయం నుంచి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి
- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది
- ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు
- విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** గత కొన్ని రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమే అయ్యాయి. ప్రత్యేకంగా కొన్ని జిల్లాల్లో మోస్తారు, భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులు జలకళతో నిండిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, ములుగు వంటి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఉన్నతాధికారులతో శనివారం భేటీ అయ్యారు. ప్రధానంగా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌లతోపాటు కూడా ఆయన చర్చించారు. బృందాలుగా మోహరించాలని ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి, విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా

... మిగతా 2 లో



- రాజగోపాల్ రెడ్డిపైటీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలకు సిద్ధమైంది
- రాజగోపాల్ వ్యాఖ్యలను పరిశీలించామని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు

2లో

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై వేటు..?



కరీంనగర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో 'నక్సల్స్ నరమేధం- మేధోమథనం

2లో

## నక్సలిజాన్ని అంత మొందించడమే మోడీ లక్ష్యం



## కేసీఆర్ కారణజన్ముడు

- కేసీఆర్ గురించి బీఆర్ఎస్ నేత ఒకరు ఆసక్తికర వ్యాఖ్యలు
- ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- కేసీఆర్ ఒక కారణజన్ముడని.. ఆయపై పుస్తకం రాస్తానని తెలిపారు
- మహేంద్ర తోటకూరి అనే వ్యక్తి ప్రజాయోధుడు అనే పుస్తకాన్ని రాశారు
- తాజాగా తెలంగాణ భవన్‌లో దీన్ని ఆవిష్కరించారు
- తెలంగాణ బాగుపడాలంటే ప్రత్యేక రాష్ట్రమే మార్గమని కేసీఆర్ భావించారు

2లో




- కరీంనగర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు
- నక్సలైటులే దేశ భక్తులుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు
- నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం అని అన్నారు
- భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది
- సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు

# ముదురుతున్న బనకచర్ల వివాదం

**పోరాటం చేస్తున్న తెలంగాణ...**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి, ఇది గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఉల్లంఘిస్తుందనీ, జీడబ్ల్యూడీటీ (%+ఔఖ%) అవార్డును అతిక్రమిస్తుందని ఫిర్యాదు చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణలో సాగునీరు, తాగునీటి కొరత ఏర్పడవచ్చని తెలంగాణ ఆందోళన వ్యక్తం చేసింది. దీనికి స్పందిస్తూ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ప్రాజెక్టు సముద్రంలోకి వృథాగా పోయే గోదావరి నీటిని మాత్రమే వినియోగిస్తుందని, ఇది రాయలసీమను సస్యశ్యామలం చేస్తుందని, ఎవరికీ నష్టం కలిగించదని వాదించారు.

కేంద్ర జలసంఘం (CWC) ఈ ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, నీటి వినియోగ ప్రణాళికలను సమీక్షించేందుకు 12 మంది సభ్యులతో కూడిన టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం ఈ కమిటీకి ముగ్గురు నిపుణులను ప్రతిపాదించింది. వారు సాంబ్రప్రసాద్, వెంకటేశ్వర రావు, నరసింహమూర్తి. అయితే, ఈ ప్రాజెక్టు పనులు ఇంకా ప్రారంభం కాలేదనీ, ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ మాత్రమే వచ్చిందని కేంద్రం... రాజ్యసభలో వెల్లడించింది.

**మూడు దశల్లో నిర్మాణం...**

ఈ ప్రాజెక్టును 3 దశల్లో నిర్మించాలనే ప్లాన్ ఉంది. మొదటి దశలో పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజికి నీటిని తరలించడం, రెండో దశలో బొల్లపల్లి రిజర్వాయర్‌కు తరలింపు, మూడో దశలో బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని చేర్చడం. దీనికి 400 కిలోమీటర్ల కాలువలు, 9 లిఫ్టులు, 4,000 మెగావాట్ల విద్యుత్ అవసరం. కేంద్రం ఈ ప్రాజెక్టుపై స్పష్టమైన మార్గదర్శకాలను త్వరలో ఇస్తుందని ఏపీ ప్రభుత్వం ఆశిస్తోంది. కానీ తెలంగాణ ఆందోళనలు, పర్యావరణ అనుమతులు లేకపోవడం వల్ల ఇది ఆలస్యం కావచ్చు.

చంద్రబాబు ఈ ప్రాజెక్టును తరచూ లేవనెత్తడం వెనుక రాయలసీమలో నీటి కొరతను తీర్చాలనే లక్ష్యం ఉంది. అయితే, తెలంగాణతో సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వివాదానికి కారణమవుతోంది. ఈ విషయంలో రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జరిగితే పరిష్కారం లభించే అవకాశం ఉందని



చంద్రబాబు ఆశిస్తున్నారు. ఐతే.. ఆయన తరచూ దీని గురించి మాట్లాడుతుండటం, అలాగే ఏపీ ప్రభుత్వంలో ఇతర నేతలు కూడా స్పందిస్తుండటం.. తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. కాంగ్రెస్ సర్కారు.. బలంగా పోరాడట్లేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. దాంతో.. సీఎం రేవంత్ కూడా క్రమంగా స్వరం పెంచుతున్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై వేటు..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తెలంగాణ పీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. రాజగోపాల్ వ్యాఖ్యలను పరిశీలించామని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు. ఆయన గురించి క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎందుకు అలా మాట్లాడారు..? ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో తెలుసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

తనకు మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తితో.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై గతంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలకు పాల్పడిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ తన భాష మార్చుకోవాలంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని సూచించారు. మరో మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి అని, ఆ తర్వాత ఎవరన్నది అప్పుడు చూడొచ్చునన్నారు. అందరం కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రమంత దుమారం రేపడంతో.. కాంగ్రెస్ అధిష్టానం స్పందించింది. ఈ మేరకు ఆయన వ్యాఖ్యలు పీసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

- రాజగోపాల్ రెడ్డిపైటీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలకు సిద్ధమైంది
- రాజగోపాల్ వ్యాఖ్యలను పరిశీలించామని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు
- క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు
- ఎందుకు అలా మాట్లాడారు,ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో తెలుసుకుంటున్నారు
- మంత్రి పదవి దక్కలేదన్న సీఎం రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి విమర్శలు
- రేవంత్ తన భాష మార్చుకోవాలంటూ వ్యాఖ్యలు చేశారు

# ఐదేళ్ల బాలుడిపై అత్యాచారం.. దారుణంగా హత్య..!



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలోని ఉప్పల్‌లో పాశవిక ఘటన చోటుచేసుకుంది. ఓ కామాంధుడు ఐదేళ్ల బాలుడిని అత్యాచారం చేసి.. ఆపై దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ అనూహ్య విషాదంతో బాలుడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్థానికులు సైతం షాక్ కి గురవుతున్నారు.

**ఘటన ఎలా జరిగింది?**

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈశ్వర్ పాండే కుటుంబం గత రెండు నెలలుగా రామంతపూర్‌లోని కేసీఆర్ నగర్‌లో నివాసం ఉంటోంది. ఈశ్వర్ స్థానికంగా ఉన్న ఓ టింబర్ డిపోలో పని చేస్తున్నాడు. అదే డిపోలో నిందితుడు బిహార్‌కు చెందిన కమర్ కూడా పనిచేస్తున్నాడు. ఆగస్టు 12న (గురువారం) ఐదేళ్ల మనోజ్ పాండే కనిపించకపోవడంతో బాలుడి తండ్రి పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు. దాంతో ఉప్పల్ పోలీసులు వెంటనే విచారణ ప్రారంభించి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించారు.

ఈ క్రమంలోనే బాలుడి కుటుంబానికి పరిచయమైన కమర్ అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కమర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజం ఒప్పుకున్నాడు. బిస్కెట్ల ఆశ చూపిస్తూ బాలుడిని పొదల దగ్గరికి తీసుకెళ్లి.. అక్కడ లైంగిక దాడి చేసి స్పృహ తప్పిన బాలుడిని గొంతు నులిమి చంపేశాడు. అనంతరం శవాన్ని అక్కడే వదిలేసి వచ్చేశాడు. ఆగస్టు 15వ తేదీ రాత్రి మనోజ్ మృతదేహం లభించింది. శవాన్ని పోస్టుమార్టం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.

కాగా ఒక్కగానొక్క కొడుకును కోల్పోయామని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ నెల 12న నా కొడుకు మిస్సయ్యాడు. మేము మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చిన తర్వాతే కమర్‌పై అనుమానం కలిగిందన్నారు. సీసీ ఫుటేజ్ చూపించేవరకు కూడా కమర్ మాతో కలిసి మెలిసి తిరిగాడని.. తమ పిల్లలతో ఆడుకునే వాడని అన్నారు. ఇంతటి దారుణానికి ఒడిగడతాడని అసలు ఊహించలేదని.. బాబును చంపిన నరరూప రాక్షసులకు కఠిన శిక్ష తప్పక పడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక ఉప్పల్ పోలీసులు కమర్‌పై పోక్సో చట్టం, హత్య, లైంగిక దాడి కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలుడి కుటుంబానికి న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు. పరిచయం ఉన్నవారే ఇంతటి దారుణానికి ఒడిగడతారని ఎవరు ఊహించరని.. ఈ ఘటనతో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# 15 జిల్లాల్లో భారీ వర్షాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఉండాలని ఆయన ఆదేశించారు.

ముఖ్యంగా తెలంగాణలోని 15 జిల్లాలలో వాగులు వంకలు భారీ వర్షాలకు పొంగి పొర్లే అవకాశం ఉంది. రహదారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టాలి.

లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని వెంటనే ఎలాంటి అపాయం జరగకుండా ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆయన ఆదేశించారు.

దీంతోపాటు నీటి విడుదలపై ముందుగానే నీటిమట్టం ఎప్పటికీ అప్పుడు పరిశీలించాలని క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ జబ్బులు, విష జ్వరాలు పెరుగుతున్నాయి. ప్రజలను అప్రమత్తం చేయాలి. దోమలు, నీటి నిల్వ ఉండకుండా సూచించాలి. క్రిమి కీటకాల వల్ల ఆ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్ధ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**హైడ్రా, జీహెచ్ఎంసీ అప్రమత్తం..**

ఇక జీహెచ్ఎంసి పరిధిలో ఎస్డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బందితోపాటు హైడ్రా తక్షణమే సహాయక చర్యల అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ తగినంత మందులు కూడా అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే పలుచోట్ల అవసరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

ఇక మరోవైపు గోదావరి నదిలో వరద ఉధృతి బాగా పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు కూడా వేటకు వెళ్ళకూడదు అని ఇరిగేషన్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రధానంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు అలర్ట్ చేశారు.

- గత కొన్ని రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం
- ప్రత్యేకంగా కొన్ని జిల్లాల్లో మోస్తారు, భారీ వర్షాలు కురిశాయి
- ఉదయం నుంచి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి
- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది
- ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు
- విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు



## నక్సలిజాన్ని అంత మొందించడమే

# మోడీ లక్ష్యం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నక్సలైటులే దేశ భక్తులు అని కొంత మంది అర్బన్ నక్సలైట్లు చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైటు లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా? జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని క్వశ్చన్ చేశారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.

కరీంనగర్ లో ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం' చర్చలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాదాసి బాబూరావు, విభాగ్ ఇంఛార్జ్ అన్నల్ దాస్ మురళి, సంయుక్త కార్యదర్శి ముత్యాల రాకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్ మాట్లాడారు.

భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, ఆపరేషన్ కగార్ ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమని బండి సంజయ్ కుమార్ అన్నారు. నక్సలైట్లతో గతంలో చర్చలు జరిపిన కాంగ్రెస్ ఏం సాధించిందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నంత కాలం నక్సలైట్ల నిషేధం విధించిన కేసీఆర్ అధికారం పోగానే చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. నక్సలైట్ల సమస్య సామాజిక కోణంగా చూడాలని మాట్లాడుతున్న పౌర హక్కులు, మానవ హక్కుల సంఘం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నక్సలైట్ల చేతిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోయినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నక్సల్స్ దురాగతాలవల్ల దాదాపు 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



# కేసీఆర్ కారణజన్ముడు

- కేసీఆర్ గురించి బీఆర్ఎస్ నేత ఒకరు ఆసక్తికర వ్యాఖ్యలు
- ప్రతిపక్ష నేత, బీఆర్ఎప్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- కేసీఆర్ ఒక కారణజన్ముడని.. ఆయపై పుస్తకం రాస్తానని తెలిపారు
- మహేంద్ర తోటకూరి అనే వ్యక్తి ప్రజాయోధుడు అనే పుస్తకాన్ని రాశారు
- తాజాగా తెలంగాణ భవన్‌లో దీన్ని ఆవిష్కరించారు
- తెలంగాణ బాగుపడాలంటే ప్రత్యేక రాష్ట్రమే మార్గమని కేసీఆర్ భావించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గురించి బీఆర్ఎస్ నేత ఒకరు ఆసక్తికర వ్యాఖ్యలు రాశారు. కేసీఆర్ ఒక కారణజన్ముడని.. త్వరలోనే ఆయపై పుస్తకం రాస్తానని తెలిపారు. ఇంతకు ఆయన ఎవరంటే.. తెలంగాణ శాసనమండలిలో ప్రతిపక్ష నేత, బీఆర్ఎప్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి . కేసీఆర్ జీవితం ఆధారంగా మహేంద్ర తోటకూరి అనే వ్యక్తి ప్రజాయోధుడు అనే పుస్తకాన్ని రాశారు. తాజాగా తెలంగాణ భవన్‌లో దీన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మధుసూదనాచారి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాయోధుడు పుస్తకం చాలా బాగుందని.. త్వరలోనే తాను కూడా కేసీఆర్ గురించి ఓ పుస్తకం రాస్తానని తెలిపారు.

తెలంగాణ బాగుపడాలంటే ప్రత్యేక రాష్ట్రం సాధించడమే మార్గమని కేసీఆర్ భావించారని.. జయశంకర్ సార్‌తో కలిసి పోరాటం చేశారని మధుసూదనాచారి తెలిపారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మందిని ఒక్కతాటిపైకి తెచ్చి.. సుమారు 14 ఏళ్లు పోరాటం చేశారని గుర్తు చేశారు. శాంతియుతంగా పోరాడి.. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కేసీఆర్ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి.. ముఖ్యమంత్రిగా గెలిచి దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

అలానే కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. దాన్ని తరతరాలకు జీవనదిలా అందించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో తాను కూడా కేసీఆర్‌పై పుస్తకం రాస్తానని ఆయన చెప్పారు.ప్రజాయోధుడు పుస్తకాన్ని రాసిన మహేంద్ర తోటకూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసీఆర్ జీవిత చరిత్రను రాయడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేటీఆర్ ప్రోత్సాహంతోనే తాను ఈ పుస్తకం రాయాలని అనుకున్నానని చెప్పుకొచ్చారు. మూడు నెలలు కష్టపడి కేసీఆర్ బాల్యం నుండి ఇప్పటి వరకు జరిగిన ముఖ్యమైన విషయాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తీరు.. ప్రత్యేక రాష్ట్ర సాధన.. ఆపై తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పదేళ్లలో చేసిన అభివృద్ధి గురించి పుస్తకంలో వివరించానని ఆయన తెలిపారు.

**అలానే బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ల మీద కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు ఈ పుస్తకం సమాధానం చెబుతుందని మహేంద్ర చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఒక గొంతుకగా మారి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. తెలంగాణలోని ప్రతి ఊరిలో, చెరువులో, నల్లా నీళ్లలో, మొక్కల్లో కూడా కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయని తెలిప్నా. ఎవరూ ఆయన ఆనవాళ్లను, ముద్రను చెరిపివేయలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజాయోధుడు పుస్తకం చదివిన వారు అద్భుతంగా ఉందని ప్రశసంలు కురిపిస్తున్నారు.**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
17.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## చౌటుప్పల్ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు



**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షులు సందగళ్ల సతీష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి తూర్పునూరి రవి గౌడ్, చౌటుప్పల్ పట్టణ ప్రజలకు, శ్రేయోభిలాషులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎలాంటి అవాంఛనీయాలకు తావు లేకుండా పిల్లాపాపలు కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలు తెలిపారు.



## కృష్ణుడు చూపిన మార్గం అనుసరణీయం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రపంచానికి కృష్ణుడు చూపిన మార్గం అనుసరణీయమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గండిపేట మండల పరిధిలోని కోకాపేటలో ఉన్న ఇస్కాన్ లో హరికృష్ణ హెరిటేజ్ టవర్ లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కరసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు ధర్మ సంస్థాపనార్థం ఎంతో కృషి చేశారని కొనియాడారు. నేటి యువతీ యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:**
బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణలో కోలాటాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు నాగరాజ్,తిరుపతి,మధు,సత్యం, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,శివా చౌదరి,కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

### శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాబోయే గణేష్ ఉత్సవాల్లో నిర్వాహకులు నిబంధనలు పాటించాలని శంషాబాద్ రూరల్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన, ఊరేగింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై పెద్దషాపూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్సవాల్లో ఊరేగింపు సమయంలో అందరూ సంయమనంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం మత్తులో ఊరేగింపు నిర్వహించొద్దు అన్నారు. బీజీలకు ఎలాంటి అనుమతులు లేవని ఈ సందర్భంగా ఏసిపి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాళ్లను ప్రశాంతంగా జరుపుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కాప్రా, విశాలభారతి:**
మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు భక్తులు తరలివచ్చారు. ఆలయం నలుమూలలా పూలదండలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా. మారుమ్రోగిపోయింది. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని, ఉత్సవాలు భక్తి భావనను పెంచడమే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి వేదికలు అవుతాయన్నారు. యువత ఈ విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి, కార్పొరేటర్ కళ్లెం



- ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , హయత్ నగర్
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోలోని రాఘవేంద్ర కాలనీలో దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ రాఘవేంద్ర కాలనికి సంబంధించిన కాలనీ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం, మహిళా సంగం, ఆలయ కమిటీ, వాసులందరు కలసికట్టుగా ఉంటూ అతి తక్కువ స్థలంలోనే ఒక ప్రణాళికతో ఒకే చోట పోచమ్మ దేవాలయం, కాలనీ సంక్షేమ సంఘం భవనము,కాలనీ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవడం అభినందించవలసిన విషయమని, కాలనీ వాసులందరూ ఓపెన్ జిమ్ పరికరాలను ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ బీ ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, బి జె పి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం,సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం, మహిళా సంగం, ఆలయ కమిటి సభ్యులు కాలనీవాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**తొర్రూరు, విశాలభారతి:**
హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలోని గాజులరామారం లోని మహారాజ ఫంక్షన్ హాల్ లో ఆగస్టు 20 - 22 వరకు జరగనున్న సిపిఐ రాష్ట్రమసభల సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా గౌరవ అధ్యక్షులు హెూమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ ఆవిష్కరించారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీగా శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన, రైతాంగ సమస్యల పైన అనేక పోరాటాలను కొనసాగిస్తుందని పునరుద్ఘాటించారు. కార్మిక, కర్షక, ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే విధివిధానాలను ఎప్పటి కప్పుడు సుదీర్ఘంగా ఉద్యమాలను



కొనసాగిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలం సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మండల నాయకులు వీరన్న, వెంకన్న, కుమారు, మల్లయ్య, సాయిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాలకు తరలిరండి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో నేడు ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి , గంగాదేవి , పోచమ్మ అమ్మవారి బోనాలను ముదిరాజ్ కులస్థులు ఘనంగా జరుపనున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ .. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు

## బోర్ పంప్ ప్రారంభించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి


**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం రోజున ఆకస్మికంగా విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తదనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నీళ్ల సమస్య ఉండకూడదంటూ పూర్వ విద్యార్థులైన మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ వారి మిత్ర బృందంతో వేయించిన బోరుబావిలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బోరు మోటార్ ఇప్పించి, తదనంతరం దాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు సందగళ్ళ సతీష్ గౌడ్, ఎండి హాన్ను భాయ్ం,గంగ రాములు,యువజన సంఘం నాయకులు తూర్పు రవి గౌడ్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఆ పాఠశాల ఉపాధ్యాయులనీ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు అభినందనీయం

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**
చెన్నూరు (పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం, సభ్యులు మిట్టకోల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినమహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో వేలకోట్ల రూపాయలు తెచ్చి తొర్రూరు, పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహనీయుడని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు రోడ్లు,తొర్రూరులో జూనియర్ సివిల్ కోర్టు, డిగ్రీ కళాశాల,మున్సిపాలిటీ భవనం, సెంట్రల్ లైటింగ్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రైతుల కోసం సబ్ స్టేషన్ ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు. దుగ్యాల లాంటి మంచి నాయకున్ని ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారని అన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సుమారు 800 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ




శ్రీనివాస్, నలుగురి రామలింగం, చిట్టిమల్ల మహేష్, వేల్పుల ఐలయ్య,అంగన్వాడీ టీచర్లు శైలజ, సుకన్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
17.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



ఆర్మూర్, విశాలభారతి:
ఆర్మూర్ నియోజకవర్గంలోని శనివారం గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయం నుండి కృష్ణుడి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణుడు మందిరాలు కళకళలాడాయి, కొన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో సందడి వాతావరణం నెలకొంది.

# గంజాయి ముఠా గుట్టు రట్టు

- 20 కిలోల గంజాయి ప్యాకెట్లు పోలీస్ స్వాధీనం
- ఒడిస్సా నుంచి మహారాష్ట్రలోని నాగపూర్ తరలింపు



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:
అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు ప్రమాదం చోటు చేసుకోవడంతో కారులో గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టు రట్టయింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండల కేంద్రం లో శుక్రవారం రాత్రి బాటసింగారం ప్రాంతంలో టీఎస్ 26 డి 100 4 నెంబర్ గల కారు అతివేగంతో వచ్చి డివైడర్ను ఢీ కొట్టి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు పోలీస్ పెట్రోలింగ్ వాహనానికి సమాచారం అందించారు. వెంటనే పోలీసు వారు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండి డ్రైవింగ్ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు కారును పూర్తిగా పరిశీలించిన పోలీసులు అందులో మద్యం బాటిల్స్ గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి అబ్దుల్లాపూర్మెట్ మండల పోలీస్ స్టేషన్కు తరలించారు, కారు డ్రైవర్ మహబూబాబాద్ జిల్లా పుల్లూరు మండలం బి ఆర్ఎమ్ తండా గ్రామానికి చెందిన భూక్య మధుగా గుర్తించారు, మధుకు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ సర్కిల్ కు చెందిన సాదిక్ అనే స్నేహితుడు ఉన్నట్లు సూచనల మేరకు గంజాయి తరలించే ఒప్పందానికి మధు ఒప్పుకున్నడు అని తెలిపారు, ఒడిస్సా నుంచి మహారాష్ట్ర గంజాయిను సొంతంగా తరలిస్తే తనకు ఎక్కువ డబ్బులు పొందవచ్చని మధుకు ఆశ చూపించి ఒప్పించిచాడు, గంజాయి రవాణాకు మధు అంగీకరించడంతో సాదిక్ కు రూ 50 వేలు ఇచ్చి తేదీ 13 8 25న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రిలోని గోక వరంకు వెళ్లి అక్కడ ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తికి మరొక రూ 45000 ఇచ్చి గంజాయి ప్యాకెట్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు, మధు దారి ఖర్చులకోసం రూ 5 వేల రూపాయలు తన దగ్గరే ఉంచుకున్నాడు. తేదీ 14. 8.25 రాజమండ్రి నుంచి ఖమ్మం జిల్లా ఖానాపూర్ వచ్చి తేది 15. 08.25 న హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని నాగపూర్ కు వెళ్లే క్రమంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం వద్ద అతివేగంతో వచ్చిన కారు డ్రైవర్ డివైడర్ను ఢీకొట్టడంతో కారు ప్రమాదానికి గురి కావడం తో కారులో ఉన్న గంజాయి బాగోతం బయటపడింది అని అన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



ఆర్మూర్,విశాలభారతి:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలనభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం బోధన్ డివిజన్ పరిధిలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సూచించారు. వర్ని మండల పరిధిలోని జలాల్పూర్ లో గల సైదుపూర్ రిజర్వాయర్, రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొప్పాపూర్ లో గల గుండ్ల వాగును మరియు బోధన్ పట్టణంలోని షర్బత్ కెనాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తక్కువ ఎత్తు కలిగిన వంతెనల పై నుండి వరద నీరు ప్రవహించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వంతెన దాటకుండా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలకు సూచించారు. వర్షాల వలన ఇబ్బందులు కలిగితే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లరాదని మరియు పశువుల కాపరులు వాగుల వద్దకు వెళ్లవద్దని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్లో డయల్ 100 లేదా కంట్రోల్ రూమ్ 8712659700 గల నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట బోధన్ ఎసిపి శ్రీనివాస్, రుద్రూర్ సిఐ ఆర్ కృష్ణ, వర్ని ఎస్సైమహేష్, రుద్రూర్ ఎస్సై సాయన్న వర్ని ఎంపీడీవో వెంకటేష్ లు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చౌటుప్పల్, విశాలభారతి:
మండలలోని పిల్వాల్పహాడ్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంగం సమావేశం ఏర్పాటు చేసి,తదనంతరం ఆ సభ్యుల సమక్షంలో నూత న కార్యవర్గంని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా ఈ కమిటీ నూతన అధ్యక్షుడిగా యర్ర పరమేష్ s/o ఎల్లయ్య, ఉపాధ్యక్షుడుగా యర్ర మహేష్ s/o అంజయ్య ప్రధాన కార్యదర్శిగా యర్ర మహేష్ s/o గాలయ్య కోశాధికారిగా పిల్లి ప్రభాకర్ కార్యదర్శిగా యర్ర పరశురాములు ప్రచార కార్యదర్శిగా యర్ర గౌతం యర్ర గణేష్ కార్యవర్గ సభ్యులుగా యర్ర నాగరాజు,పిల్లి శేఖర్,యర్ర కిషన్,యర్ర నరేష్,కత్తుల నరేష్,యర్ర రాజు,యర్ర శ్యాంసుందర్,పిల్లి సాయి,యర్ర కిరణ్,యర్ర అర్జున్,యర్ర సాయి,యర్ర అరవింద్,గౌరవ అధ్యక్షులు గా యర్ర వినోద్ కుమార్,యర్ర పెంటయ్య,యర్ర అంజయ్య,పిల్లి మల్లయ్య,గౌరవ సలహాదారులుగా యర్ర బుచ్చయ్య,యర్ర రాములు, సింగపంగా ముత్యాలు,యర్ర గోపాల్,పిల్లి శంకరయ్య,యర్ర అర్జున్,పిల్లి రంగయ్య,పిల్లి బాలయ్య,యర్ర నరసింహ,యర్ర రాములు, జనగాం రంగయ్య ఎన్నుకొన్నారు.

## వదలని ముసురు



- నిజామాబాద్ జిల్లాలో రోజంతా కురిసిన వర్షం
- జలాశయాలకు భారీగా వరద నీరు
- కలకలాడుతున్న చెరువులు

ఆర్మూర్, విశాలభారతి:
శుక్రవారం సాయంత్రం నుండి విస్తారంగా వర్షం పడుతుంది. శనివారం రోజంతా ముసురు కమ్మేసింది దీంతో విస్తారంగా వర్షం కురుస్తుంది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజులు భారి నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం సాయంత్రం నుండి శనివారం వర్షం పడుతూనే ఉంది. భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు నుండి మత్తడి దూకడానికి సిద్ధంగా ఉన్నాయి అక్కడక్కడ అలుగులు పారుతున్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం 2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా కోటగిరి 6.3 సెం. మి వర్ని5.3 సెం. మి మోపాల్ 4.5 సెం.మి రుద్రూర్లో4.3సెం.మిల వర్షం కురిసింది. అత్యల్పంగా సాలూర 0.4సెం.మి బోధన్ 0.5సెం.మి మోర్తాడ్, మెండోరా 0.6సెం.మి ల వర్షం కురిసింది జిల్లాలో 15 మండలాలలో సాధారణ వర్షపాతం నమోదు కాగా, 16 మండలాల్లో లోటు వర్షపాతం నమోదయింది కామారెడ్డి జిల్లా మద్నూరు లో 11 సెం.మి వర్షం నమోదయింది. తెలంగాణ ఉత్తర వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద వచ్చి చేరుతుందని అధికారులు తెలిపారు. జలాశయంలోకి 1,04,879 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుంది. 4,952 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదవుతుంది. ప్రాజెక్టులోకి ఇంట్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దిగవన ఉన్న ప్రజలు నదిలోకి వెళ్ళవద్దని కోరారు.



## గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం

ఆర్మూర్, విశాలభారతి:
79వస్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాద్గుణ గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో యువకులకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు. యువకులు క్రీడలను అడడంవలన మానసిక స్థితి, ఫిట్నెస్ మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కమ్మరిశ్రీనివాస్, బ్యాగరి భోజేందర్, ,సాంబారువిఠల్,మౌల ఖాన్,నారాయణ,నాగన్న,మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కీసరలో ఘనంగా కృష్ణ అష్టమి వేడుకలు

కీసర, విశాలభారతి:
కీసరలో శనివారం ఘనంగా శ్రీ కృష్ణ ఆష్టమి వేడుకలు నిర్వహించిన యాదవ సంఘం సభ్యులు.కీసర ప్రధాన కూడలిలో యాదవ సంఘం అధ్యక్షుడు మచ్చని అరవింద్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీసర సి ఐ అర్వపల్లి ఆంజనేయులు,కీసర సెక్టార్ ఎస్ ఐ వెంకటేశ్.పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సి ఐ, ఎస్ ఐ కి శాలువ కప్పి సత్కరించిన యాదవ్ సంఘం అధ్యక్షుడు మచ్చని అరవింద్.ఈ సంధర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలకు వచ్చిన సిఐ అంజనేయులు,ఎస్ఐ వెంకటేశ్ అలాగే మాజీ ప్రజా ప్రతినిధులకు కృత్ఞతలు తెలిపారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహంతో ప్రధాన కూడలిలో ఊరేగింపు నిర్వహించిన యాదవ్ సంఘం సభ్యులు. కార్యక్రమంలో కీసర గుట్ట ట్రస్టు సభ్యులు పోషబోయిన రాజు,మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్,శ్రీశైలం,రాజు,మచ్చని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జైపాల్ రెడ్డికి అభినందనలు తెలిపిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన కొత్తపల్లి జైపాల్ రెడ్డిని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగు నితిన్, బోర మధుసూదన్, శశి వర్ధన్ తోపాటు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- పసుమముల గ్రామం, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ
- కల్చరల్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమముల గ్రామంలోని శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలనీ అధ్యక్షులు సోమయ్య పాల్గొని కాలనీవాసులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు, శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నపిల్లలతో శ్రీకృష్ణున్ని వేషధారణలు వేయించి ఆటపాటలతో కాలనీవాసులు పిల్లలు పెద్దలు ఉట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీవాసులు, పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
17.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com








# శ్రీ క్రిష్ణ జన్మాష్టమి సందర్భంగా
# అలరించిన.... చిన్ని క్రిష్ణులు..గోపికలు...

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి.



**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి గ్రామంలో శ్రీ కృష్ణ జన్మ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెల్లో రేపల్లె వాడల్లో ప్రతి ఇంట చిన్నారులను శ్రీ కృష్ణుడి మరియు గోపిక స్త్రీల వేషధారాలలో తయారుచేసి అంగారం వైభవంగా సంబరాలు చేసుకున్నారు. యువతి యువకులు ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగాసి రమేష్ పాల్గొని జిల్లా ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కూకట్ పల్లిలో..**
కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని గీతాంజలి మోడల్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపిక వేషధారణలో అందర్నీ అలరించి ఆకట్టుకున్నారు. గీతాంజలి మోడల్ హై స్కూల్ లో చదివే విద్యార్థులు కృష్ణుడు వేషధారణలో దూదేకుల షఫీక్ రెహమాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.అదేవిధంగా గోపికల వేషధారణలో చోటి,మెహ్రూక్ ఉన్నిసా బేగం,హరిని సాయి, భవ్య, ఎంతగానో అలరించారు. చిన్నారులు వేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

**మునుగోడులో..**
మండల కేంద్రంలోని శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు వేషధారణతోఉట్లు కొట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ సంఘం అధ్యక్షులు సాగర్ల లింగస్వామి యసరాణి సైదులు చాపల శ్రీను సాగర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.











